పట్టించుకోకుండా తుడిచేసుకుపోతుంటే, నా బొంద నే నేం వెలగబెట్టనూ యీ కొంపలో? వుద్యోగం సద్యోగం లేకబోయినా ఇహ ఆ వీధులన్నీ ఆ పొద్దుంముక్కేసుకుని బలాదూరు చుట్టి రామంటేసరి అదే మనకు యిహం, పరం! వూళ్ళోవాళ్ళేంకాపరాలు చేసుకోటంలా? వాళ్ళకూ పెళ్ళాం బిడ్డల్లేరూ? అవ్వ, ఎవళ్ళన్నా వింటే ఇట్టేనవ్విపోతారు! యింటికొచ్చేసరికి, అన్నీ అమరిగ్గా వార్చి సిద్ధం చేస్తే బఱ్ఱునచీది, బ్రేవుమని త్రేన్చి శతకాలు వల్లించుకుంటూ, పవళించేసరికి జన్మలు తరించిపోతుండె! వూఁ, వారుస్తారు సిద్ధంగా! ఒక్కటంటే ఒక్క పదార్థం యింటో మంటబెట్టరు, తింటానికి అన్నీ వఱ్ఱగా వుండాలి! బొందమీద ఇంత బెల్లంగడ్డ పారేసిపొమ్మని వారంరోజుల్నుంచి కోడై కూస్తున్నా, ఏదీ?" ఆవజాన మంగలంలో పేలాలు ఏపినట్టు పెటపెటలాడిస్తుండది మాలచ్చుమమ్మ.

"పుల్చులో బెల్లం పడకబోతే దాని రుసే పోయె!" అన్నాదు పాపదు బెల్లంమాట యినేతలికి.

"ఎవఱ్ఱా నువ్వూ, చుంచుకుమల్లే అక్కణ్ణుంచున్నావూ, చీకట్లో కనపడకుండా!" అన్నది మాలచ్చుమమ్మ పాపణ్ణి అప్పుటికప్పుదు సూసినట్టు.

"నేను పాపణ్ణి గదటండి దొర్సానమ్మగోరూ" అన్నాదు పాపదు.

"పాపం బద్దలయినట్టే వుంది – ఒరేయ్ పాపదూ!" అన్నది మాలచ్చుమమ్మ పాపణ్ణి నిలువునా చూస్తూ.

"యీడే వుండా దొర్సానమ్మగోరూ" అన్నాదు, పాపదు మనిషి నిలదొక్కుకుంటా.

"యీాయ నేమన్నా కనుపించారుట్రా నీకూ?"

"యీాయ నెవురండి దొర్సానమ్మగోరూ" అన్నాదు పాపదు.

"నా బొందా, నీ బొందా – మా వారు ఎక్కడన్నా కనుపించారుట్రా?"

"అబ్బే, అగుపిస్తే సెప్పనంటండి దొర్సానమ్మగోరూ?" అన్నాదు పాపదు.

"ఎక్కడన్నా వూరేగనీ – యిదిగో పాపదూ, నీకు పుణ్ణెముంటుంది, కాస్త ఆ వెంకటస్వామి కొట్టుకు వెళ్ళి ఓ సవాపావుబెల్లం మీ అయ్యగారి పేరు చెప్పి తెచ్చి పెడ్తావుట్రా?"

"అబ్బే, అదెంత పనండి దొర్సానమ్మగోరూ, యిమానం ఎల్లినట్టు ఎల్లిరానూ."

సీతామాలచ్చుమమ్మ బెల్లంకోసం గుమ్మంలో అటనే కూకుండది.

"ఈ శూద్రసన్నాసివాళ్ళనంతా బతిమలాడాల్సిన ఖర్మేం పట్టిందంటా? పులుసులోకి బెల్లం లేకబోతే యీ అడ్డమైన అంటపక్షులా యిహ దిక్కూ – అవ్వ,

